అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- వాడవాడలా అంబేద్కర్‌కు ఘన నివాళులు

భీమడోలు: అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. కోడూరుపాడు, అంబర్‌పేట, వడ్లపట్లలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ జయంత్యుత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, కోడూరుపాడు, అంబర్‌పేట సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, ఏపూరి భానుదీపిక రాంబాబు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మరడ రమాదేవి, ఉంగుటూరు మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీటీసీలు విజయభాను, పాల్నాటి శ్రీను, నాయకులు సిద్దాబత్తుల పరమేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, దశకుమార్, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

అందరివాడు అంబేద్కర్

ఉంగుటూరు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం ఉంగుటూరు, కైకరం, దొంతవరం, రావులపర్రులో ఆయన పర్యటించి అంబేద్కర్ జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే వాసుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, మహిళా అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉంగుటూరు: కైకరంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు తదితరులు



భీమడోలు: అంబర్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, నాయకులు



భీమడోలు: చినలింగంపాడులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ తదితరులు



గణపవరం: పిప్పరలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు మంగరాజు తదితరులు

వాడవాడలా వేడుకలు

మండలంలోని గుండుగొలను, భోగాపురం, పూళ్ల, భీమడోలు, వడ్లపట్ల, ఆర్జావారిగూడెం, చినలింగంపాడు, పెద్దలింగంపాడు, భీమడోలు సంతమార్కెట్, ఆరుంధతీ కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం పూలమాలలు వేసి ఘన నివాళులిర్పించారు. భీమడోలు పంచాయతీ పరిధిలోని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, గుండుగొలనులో సర్పంచ్ కూర్మా లక్ష్మీరాజ్‌కుమార్, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు తదితరులు అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. భీమడోలులో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యర్రంశెట్టి ఏడుకొండలు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.కార్యక్రమాల్లో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, ఎంపీటీసీ నత్తా నాగిని, వార్డు సభ్యుడు గొటికల మురళీ, నాయకులు మద్దాల అప్పారావు, చెక్కా పుల్లయ్య పాల్గొన్నారు.

న్యాయ కోవిదుడు అంబేద్కర్

భీమడోలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా శాంతి రథాల కమిటీ చైర్మన్ అప్పక రాంబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో మండే సుధాకర్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కోఆర్డినేటర్ రామిశెట్టి గంగాధరరావు, మండల చైర్మన్ గుల్ల సూకరాజు, కోశాధికారి గుల్ల అప్పారావు, గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనే యువత లక్ష్యం

గణపవరం: అంబేద్కర్ ఆశయ సాధనకు యువత లక్ష్యం కావాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పిప్పర, వెంకట్రాజపురంలో ఆయన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కులవివక్ష వ్యతిరేకపోరాట సమితి ఆధ్వర్యంలో అర్ధవరంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ అర్ధవరం రాము పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ గాతల సుజాత, ఎంపీటీసీ సుభాష్, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు చిన్నం చిన నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కేవీపీఎస్ కార్యకర్తలతో కలిసి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ అర్ధవరం రాము తదితరులు పాల్గొన్నారు. గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో, వెంకట్రాజపురం,కాశిపాడు, జల్లికాకినాడ, కొందేపాడులో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ బాటలో ప్రభుత్వ పాలన

గణపవరం: అంబేద్కర్ బాటలో రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తూ, అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ నిర్మాణానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా గణపవరం, సరిపల్లెలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, సర్పంచ్ మూర అలంకారం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, మాదేటి సురేష్, నడింపల్లిసోమరాజు, చనుమూరి శివ, దగ్గు నాగేంద్ర, తెనాలి సునీల్, అల్లాడిరఘు, రుద్రరాజు సుబ్బరాజు, సరిపల్లె చిన్నా, కూసంపూడి రామకృష్ణ, అడపా త్రినాద్, పసుపులేటి నాగేశ్వరరావు, నన్నేటి మోహన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో చరిత్రను తిరగరాద్దాం

- నియోజకవర్గంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తాం
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో చరిత్ర తిరగరాద్దామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. తొలుత జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ అంబేద్కర్ బాటను అనుసరిస్తున్న సీఎం జగనన్న బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు అండగా నిలిచారన్నారు. రాజ్యాధికారంలో పరిపాలనలో సంక్షేమ, అభివృద్ధిలో వారికి పెద్ద పీట వేసి సమసమాజ స్థాపనకు జగనన్న కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలో దెందులూరు నియోజకవర్గంలో బ్రహ్మాండమైన అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ దిశ, దశను ప్రణాళికాబద్ధంగా రూపుదిద్దారన్నారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ముప్పవరం సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, రాష్ట్ర వడ్డీల కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గంటా ప్రసాద్, జెడ్పీ వైస్ చైర్మన్ పీ విజయ్‌బాబు, ఏలూరు ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పీవీ రావు, చలమోలు అశోక్‌గౌడ్, గొల్ల కిరణ్, పిళ్లెం శ్యాంతంబి, కోటిపల్లి సురేష్, సంతోష్, దళిత ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు ఉన్నారు.



దెందులూరు: ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, నాయకులు

పోతునూరులో సర్పంచ్ బోదుల స్వరూప్ ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, రామారావుగూడెంలో సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, ఉపసర్పంచ్ కస్సే శ్రీనివాసరావు, నాగులదేవునిపాడులో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలా రాణి వెంకటేశ్వరరావు, కొవ్వలిలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులత, జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భరతమాత ముద్దు బిడ్డ అంబేద్కర్

పెదవేగి : భరతమాత ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పెదవేగిలో ఎంపీపీ తాతా రమ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని దళితవాడలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ తాతా సత్యనారాయణ, 9వ వార్డ్ మెంబర్ దామతోటి లక్ష్మీ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు ఎనలేనివి

పెదపాడు: బీఆర్ అంబేద్కర్ సేవలు ఎనలేనివని ఎంఈవో సబ్బితి నర్సింహమూర్తి అన్నారు. అంబేద్కర్ జయంతిని ఆదివారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈవో తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు తోట ప్రసాద్, ముసునూరి రామకృష్ణ, ఆరవల్లి రవికుమార్, వేల్పుల ప్రభాకరరావు పాల్గొన్నారు.



పెదవేగి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు



పెదపాడు: అంబేద్కర్ జయంత్యుత్సవంలో పాల్గొన్న ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి, ఉపాధ్యాయులు

ముఖ్యమంత్రిపై దాడి అమానుషం



దెందులూరు: నాగులదేవునిపాడులో ప్రచారం చేస్తున్న కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం

పెదపాడు: ముఖ్యమంత్రిపై దాడి అమానుషమని గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. పెదపాడు మండలంలోని గుడిపాడులో ఆదివారం ఆయన ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు, ఎంపీటీసీ మారుమూడి కృపామణి, ఘంటసాల సుబ్బారావు, తిరుపతిరావు, వేణు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఘన విజయానికి కృషి

దెందులూరు: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ఘన విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం అన్నారు. ఆదివారం నాగులదేవునిపాడులో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు ఆధ్వర్యంలో మేము సిద్ధం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలైన పథకాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అబ్బయ్యచౌదరిని, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌కు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు బోయపాటి గణేష్, ముసునూరు వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్లు శ్రీధర్, రాజీవ్, పెద్దిశెట్టి బసవయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కుటుంబంలో వ్యక్తిలేని లోటు తీరనిది



సుధీర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ప్రజాప్రతినిధులు

పెదవేగి : కుటుంబంలో వ్యక్తిలేని లోటు ఎవ్వరూ తీర్చలేనిదని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మండల పరిధిలో వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షుడు ఈడుపుగంటి నాగభూషణం(సుందరయ్య) ఇటీవల మరణించగా, ఆదివారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాయన్నపాలెంలో తాళం వీర్రాజు ఇటీవల మరణించగా, ఆయన సంతాప సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వీర్రాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాట్నాలకుంటలో తాడేపల్లి దానియేలు కుమారుడు సుధీర్ మరణించగా, ఎమ్మెల్యే కొఠారు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వేమూరి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దెందులూరు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోమవరప్పాడులో మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర నాయనమ్మ, వేమూరి రామతులసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వేమూరి జితేంద్ర కుటుంబ సభ్యులు పరామర్శించారు. సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ మాజీ చైర్మన్ మేకా సాంబశివరావు, నాయకులు కామిరెడ్డి నాని, మాగంటి కృష్ణమోహన్ ఉన్నారు.

దాడులతో గెలవాలనుకోవడం అవివేకం



పుప్పాల వాసు బాబు, ఎమ్మెల్యే

గణపవరం: రాష్ట్రంలో ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో టీడీపీ కూటమి దుర్మార్గపు రాజకీయాలకు తెరతీసిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు విమర్శించారు. ఆదివారం రాత్రి ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిగిన దాడి, దానిపై టీడీపీ కూటమి, పచ్చమీడియా వ్యవహరిస్తున్న తీరు అత్యంత హేయమని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణకు బెంబేలెత్తిన టీడీపీ కూటమి జగన్ సిద్ధం కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ నాయకులు ఓట్ల కోసం వస్తే రాళ్లతో సమాధానం చెప్పాలని చంద్రబాబు, ఆయన అనుచరవర్గం కార్యకర్తలను రెచ్చగొట్టడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని ఆయన అన్నారు. ప్రజల మద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అధికారంలోకి రావడం ఖాయమని వాసుబాబు అన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే సీఎం జగన్‌పై దాడి

పెదవేగి : మేమంతా సిద్ధం బస్సు యాత్రలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన గుండాలు దాడులకు పాల్పడడం దుర్మార్గపు చర్య అని వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ బైగాని రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక ఈ రకమైనటువంటి భౌతిక దాడులకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. దీనికి బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి చట్టపరంగా శిక్షించాలని రంగారావు డిమాండ్ చేశారు.

అఖిల భారత మహాసభలు ప్రారంభం

పెదవేగి: ముండూరు క్షేత్రంలో యజ్ఞవల్క్య రాజాశ్రమ 66వ వార్షికోత్సవ అఖిల భారత మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రణవ పతాకావిష్కరణ నాయకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, స్వాములు మహాసభలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు ప్రణవ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన వేదాంత మహాసభల్లో పాల్గొన్న గారపాటి చౌదరి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు పీఠాధిపతులు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ చరనానంద భారతి స్వామి మాట్లాడుతూ ఆదివారం నుంచి మూడు రోజులపాటు అఖిలభారత మహాసభలను కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శంకరానందగిరి స్వామి, సత్య నందగిరి స్వామి, శ్రీమాతా శివానందగిరి స్వామి, పలువురు భక్తులు పాల్గొన్నారు.



ముండూరులో అఖిలభారత మహాసభలు ప్రారంభ పూజలు చేస్తున్న స్వామీజీలు

ఎన్నికల విధులపై పూర్తి అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఆర్వో ఖాజావలి

ఉంగుటూరు: ఈవీఎంల పనితీరు, ఎన్నికల ప్రక్రియపై సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని ఉంగుటూరు రిటర్నింగ్ అధికారి ఖాజావలి సూచించారు. ఆదివారం ఉంగుటూరు ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎన్నికల సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహించి పలు అంశాలు వివరించారు. నారాయణపురం హైస్కూలు గ్రౌండులో నిర్వహించిన డిస్ట్రిబ్యూషన్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్వో తెలిపారు. పీవోలు, ఏపీవోల విధులు, బాధ్యతలను వివరించారు. ఇంటివద్ద ఓటింగు వేసేందుకు 85 ఏళ్లు నిండినవారికి , 40శాతం అంగవైకల్యం కలవారికి అవకాశం ఉందని ఆర్వో ఖాజావలి తెలిపారు. ఈ ఓటింగు ప్రక్రియపై సెక్టోరల్ అధికార్లు, బీఎల్వోలకు ముందుగా అవగాహన కలిగి ఉండాలన్నారు. నారాయణపురం హైస్కూలు డిస్ట్రిబ్యూషన్ సెంటరు వద్ద రెండు పోస్టల్ పోలింగు కేంద్రాలు, తహసీల్దారు ఉంగుటూరు వద్ద ఒకటి, ఎంపీడీవో కారాలయం వద్ద ఒకటి ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్డీవో ఖాజావలితోపాటు తహసీల్దార్లు వెంకటశివయ్య, జి.వరహాలయ్య, రాంబాబు, ఆయా మండలాలు ఎంపీడీవోలు వేదికపై ఉన్నారు. సెక్టోరల్ అధికార్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

సీఎం జగన్ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

భీమడోలు: రాష్ట్ర వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలనుకు ఈనెల 15వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందని ఆ పార్టీ నాయకులు ఆదివారం రాత్రి తెలిపారు. గుండుగొలను నుంచి భీమడోలు, పూళ్ల మీదుగా ఉంగుటూరు మండలం కైకరం చేసుకుంటుందన్నారు. మండలంలోని గుండుగొలను, పాతూరు, భీమడోలు, కురెళ్లగూడెం, పూళ్లలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు కోరారు. సీఎం జగన్ నారాయణపురంలో రాత్రి బస చేస్తారని నాయకులు తెలిపారు.

క్లుప్తంగా

అగ్నిప్రమాద రహిత సమాజ స్థాపనే లక్ష్యం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఫైర్ అధికారి నాగరాజు, రవీంద్రకుమార్ తదితరులు

భీమడోలు: అగ్నిప్రమాద రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని భీమడోలు అగ్నిమాపకాధికారి జి.నాగరాజు అన్నారు. భీమడోలు అగ్నిమాపక కేంద్రం వద్ద ఆదివారం జాతీయ అగ్ని మాపక వారోత్సవాలను ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కరపత్రాలు, అగ్ని మాపక యంత్రాల స్టాల్‌ను మానస ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అగ్నిమాపక వారోత్సవాల ప్రచార శకటాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫైర్ అధికారి జి.నాగరాజు అధ్యక్షత వహించారు.. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థినులు నినాదాలు చేస్తూ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గంగానమ్మ సంబరం



గుండుగొలనులో గంగానమ్మ ప్రభ ఊరేగింపు

భీమడోలు: గుండుగొలనులో గంగానమ్మ సంబరం ఆదివారం అంబరాన్నంటింది. ఉగాది తర్వాత వచ్చే ఆదివారం గ్రామానికి చెందిన యాదవ కులస్తులు దశాబ్దాలుగా ఏటా గంగానమ్మ సంబరం నిర్వహిస్తారు. గుండుగొలను జాతీయ రహదారిపై వేంచేసియున్న గంగానమ్మ ఆలయానికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేసారు. విశేషంగా అలంకరించిన గంగానమ్మ భారీ ప్రతిమలను, అమ్మవారి రెండు ప్రభలను మేళతాళాలు, శక్తి వేషాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, చిన్నారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

చేనేతలను ఆదుకున్న సీఎం జగన్



కోమర్రులో చేనేత కార్మికులతో మాట్లాడుతున్న దొంతంశెట్టి

గణపవరం: స్వాతంత్ర్యం వచ్చాక చేనేత కార్మికులకు గుర్తింపు ఇచ్చి ఆదుకున్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనని, రాష్ట్రంలో చేనేత కార్మికులంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని రాష్ట్ర ఆప్కో డైరక్టర్ దొంతంశెట్టి సత్యనారాయణ కోరారు. ఆదివారం గణపవరం మండలం కోమర్రు చేనేత సహకార సంఘం కార్యాలయంలో ఆయన మండల చేనేత కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా అర్హులైన చేనేత కార్మికులందరికీ ఏడాదికి రూ.24 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారని చెప్పారు. చేనేత కళలకు ముఖ్యమంత్రి ప్రోత్సాహం ఇస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ చేనేత కార్మికుల రుణాలు మాఫీచేసి, చేనేత సహకార సంఘాలను పునరుద్ధరించారని తెలిపారు. ఆప్కోకు ఆర్థిక జవసత్వాలను కల్పించి, రంగులు, నూలుపై 10శాతం రాయితీ ఇస్తున్నారని గుర్తు చేశారు. చేనేత కుటుంబాలు వైఎస్సార్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లం వెంకట నాగేశ్వరరావు, టి.బసవలింగం, నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

ఘనంగా పాటెమ్మ తల్లి ఉత్సవాలు

దెందులూరు: చల్లచింతలపూడిలోని పాటెమ్మ తల్లి ఆలయంలో వార్షికోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. తొలుత ఆలయ చైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు, పెరుగ్గూడెం మాజీ సర్పంచ్ హేమలత, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో మహా అన్నసమారాధన నిర్వహించారు.

కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

ఏలూరు (టూటౌన్): స్థానిక సుందరయ్య కాలనీలో ఏవీఆర్ విజ్ఞానకేంద్రం, హేలాపురి బాలోత్సవం ఆధ్వర్యంలో ఆదివారం కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు వారు అందించిన నాలుగు కుట్టు మిషన్లతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు పూర్వపు అధ్యక్షుడు ఎస్ జగదీష్, అధ్యక్షుడు నేలపాటి రోహిత్ శిక్షణ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్మిక నాయకుడు బి.జగన్నాథం, సుందరయ్య కాలనీ కమిటీ నాయకులు సాయిబాబా, మహిళలు పాల్గొన్నారు.